# నీటి పారుదల ప్రాజెక్టులు

భారతదేశం ప్రధానంగా వ్యవసాయాధారిత దేశం. వ్యవసాయానికి కావాల్సిన భూమి, నీటి పారుదల, మానవ వనరులు వంటివి దేశంలో పుష్కలంగా ఉన్నాయి. నీటిపారుదల అంతా కాలువలు, బావులు, చెరువులపై ఆధారపడింది. ఎక్కువ శాతం సాగు కాలువలు, చెరువుల ద్వారానే జరుగుతుంది.

## భారతదేశంలో ప్రధాన సేద్యపు నీటి పారుదల ప్రాజెక్టులు

| ప్రాజెక్ట్ పేరు | కేంద్రీకృతమై ఉన్న ప్రదేశం |
|---|---|
| 1. సర్దార్ సహాయక్ ప్రాజెక్ట్ | ఇది ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. శారదా, గాగ్రానదిపై రెండు ప్రాజెక్ట్‌లున్నాయి. |
| 2. గండక్ | బీహార్‌లో ఉంది. గంగానది ఉపనదులతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. బీహార్, ఉత్తర ప్రదేశ్, నేపాల్ సంయుక్త ప్రాజెక్ట్. |
| 3. ఘగ్రా ఎడమగట్టు కాల్వ పథకం | ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. ఛగ్రానదిపై ఉన్న గిరిజా బ్యారేజీ, సర్జూ నదిపై ఉన్న బ్యారేజీల మధ్య ఉన్న లింకు కాల్వ. |
| 4. కోసి ప్రాజెక్ట్ | భారత్ నేపాల్‌ల మధ్య బీహార్‌లో హనుమాన్ నగర్ వద్ద నిర్మించిన అంతర్జాతీయ ప్రాజెక్ట్. |
| 5. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ | ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ జిల్లాలో నందికొండ గ్రామం వద్ద కృష్ణనదిపై నిర్మించారు. |
| 6. రాజస్థాన్ కాల్వ ప్రాజెక్ట్ | రాజస్థాన్‌లో ఉంది. పంజాబ్‌లోని బియాస్ నదిపై ఉన్న పాంగ్‌డ్యామ్ నీటిని ఇది ఉపయోగించుకుంటుంది. |
| 7. తెహ్రీ డ్యామ్ | ఉత్తరప్రదేశ్‌లోని తెహ్రీ జిల్లా భగీరథీ నదిపై ఉంది. |
| 8. శ్రీరాం సాగర్ | ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నదిపై ఉంది. |
| 9. రామ్‌గంగా ప్రాజెక్ట్ | ఉత్తరప్రదేశ్‌లోని ఘర్వాల్ జిల్లాలో రామ్‌గంగా నదిపై ఉంది. |
| 10. భాంక్రా నంగల్ | పంజాబ్‌లోని సట్లేజ్‌నదిపై ఉంది. |

SAKSHI

| | |
|---|---|
| | భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన డ్యాం. పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్టు. |
| 11. సబర్మతి | గుజరాత్‌లోని సబర్మతి నదిపై నిర్మించారు. |
| 12. దామోదర్లోయ ప్రాజెక్ట్ | బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సంయుక్త పథకం. తిలయ్య, కోనార్, మెధాడ్, పంచట్ అనే నాలుగు డ్యామ్‌లున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని దామోదర్ నది, దాని ఉపనదుల వద్ద ఒక బ్యారేజీ ఉంది. |
| 13. చంబల్ ప్రాజెక్ట్ | మధ్య ప్రదేశ్‌లోని చంబల్ నదిపై ఉంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సంయుక్త పాజెక్ట్. గాంధీ సాగర్, రాణా ప్రతాప్ సాగర్, జవహర్ సాగర్ డ్యామ్‌లు, కోటా బ్యారేజి ఇందులోనివే. |
| 14. తుంగభద్ర | కర్ణాటకలోని బళ్ళారి జిల్లా హోస్పేట వద్ద తుంగభద్ర నదిపై ఉంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్ట్ |
| 15. సర్ ఆర్థర్ కాటన్ ప్రాజెక్ట్ | ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని దవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఉంది. |
| 16. ఎగువ కృష్ణ | కర్ణాటకలోని కృష్ణానదిపై సర్యానా పూర్, ఆల్మట్టి వద్ద రెండు డ్యామ్‌లున్నాయి. |
| 17. కాంగ్ సాబతి ప్రాజెక్ట్ | పశ్చిమబెంగాల్‌లోని కుమారి, కాంగ్ సాబతి నదులపై రెండు డ్యామ్‌లు నిర్మించారు |
| 18. బియాస్ ప్రాజెక్ట్ | పంజాబ్‌లోని బియాస్‌నదిపై పంజాబ్, హర్యానా రాజస్థాన్ రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్ట్ పాంగ్ వద్ద బియస్ డ్యామ్ ఉంది. బియాస్ ప్రాజెక్ట్ సట్లేజ్ లింకు. బియస్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ పంజాబ్‌లో ఉన్నాయి. |
| 19. థెయిన్‌డ్యామ్ | పంజాబ్‌లోని రావి నదిపై ఉంది. |

SAKSHI

| | |
|---|---|
| 20. మహానది రిజర్వాయర్ ప్రాజెక్ట్ | మధ్య ప్రదేశ్‌లో ఉంది. మహానది, దాని ఉపనదులపై నిర్మించిన రవి శంకర్ సాగర్, సందూర్, పైరి డ్యామ్‌లతో రూపుదిద్దుకున్న ప్రాజెక్ట్. బిలాయ్ ఉక్కు కర్మాగారానికి కూడా నీరు అందిస్తోంది. |
| 21. తావా ప్రాజెక్ట్ | మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ జిల్లాలో తావా నదిపై ఉంది |
| 22. హస్‌దేవ్ ప్రాజెక్ట్ | మధ్యప్రదేశ్‌లోని హస్‌దేవ్‌నదిపై ఉంది. |
| 23. ఘటప్రభ ప్రాజెక్ట్ | కర్ణాటకలో ఉంది. ఘటప్రభ నదిపై ధూప్ ధూప్‌డాల్, హిడాల్ వద్ద రెండు డ్యామ్‌లున్నాయి. |
| 24. జయక్‌వాడి | మహారాష్ట్రలో ఉంది. గోదావరి, సింధ్ పానా నదిపై రెండు డ్యామ్‌లు కట్టారు. |
| 25. హిరాకుడ్ ప్రాజెక్ట్ | ఒరిస్సాలోని మహానదిపై ఉంది. ప్రపంచంలోనే అతి పెద్దది. |
| 26. బర్గి ప్రాజెక్ట్ | మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్ జిల్లా బర్గినదిపై ఉంది. |
| 27. కక్రపారా ప్రాజెక్ట్ | గుజరాత్ కక్రపారా జిల్లాలో తపతి నదిపై ఉంది. |
| 28. ఫరక్కా ప్రాజెక్ట్ | పశ్చిమ బెంగాల్‌లో ఉంది, ఫరక్కా వద్ద గంగానదిపై ఒక బ్యారేజి, జంగీపూర్ వద్ద మరోప్రాజెక్ట్ ఉంది. ఈ రెండింటి మధ్య 39 కి.మీ. లింకు కాలువ ఉంది. ఫరక్కాపై రైలు- రోడ్డు రవాణాకు వీలుగా బ్రిడ్జి ఉంది. |
| 29. మలప్రభ ప్రాజెక్ట్ | కర్ణాటకలోని బెల్గాం జిల్లాలో మలప్రభ నదిపై ఉంది. |
| 30. మహిప్రాజెక్ట్ | గుజరాత్‌లో మహినదిపై ఉంది. |
| 31. సోనె హైలెవల్ కెనాల్ | బీహార్‌లోని సోనె నదిపై ఉంది. |
| 32. ఉకాయ్ ప్రాజెక్ట్ | గుజరాత్‌లోని తపతి నదిపై |
| 33. భీమా | మహారాష్ట్రలో ఉంది. పవానా నదిపై ఫగ్నే డ్యామ్, కృష్ణనదిపై మరో ప్రాజెక్ట్ ఉన్నాయి. |
| 34. కుకాడి ప్రాజెక్ట్ | ఇది మహారాష్ట్రలో ఉంది. దీని కింద ఐదు (యాద్‌గోవ్, |

| | |
|---|---|
| | మనిక్ దోహి, దింభా, వదాజ్, పింపాలోగావ్ జాగ్) డ్యామ్‌లున్నాయి. |
| 35. కృష్ణ ప్రాజెక్ట్ | మహారాష్ట్రలోని కృష్ణనదిపై ధోమ్, రయాధు నదిపై కన్హేర్ డ్యామ్‌లున్నాయి. |
| 36. ఎగువ పెన్‌గంగా ప్రాజెక్ట్ | మహారాష్ట్రలో పెన్‌గంగాపై ఇసాపూర్, రయాధుపై సప్లి డ్యామ్‌లున్నాయి. |
| 37. భద్రా ప్రాజెక్ట్ | కర్ణాటకలోని భద్రానదిపై ఉంది. |
| 38. పరాంబికుళం | తమిళనాడు, కేరళలోని స్థానిక ఉపనదులపై నీటి నిల్వకై 8 డ్యామ్‌లున్నాయి. |
| 39 కర్జాన్ ప్రాజెక్ట్ | గుజరాత్‌లోని కర్జాన్ నదిపై ఉంది. |
| 40. నర్మదాలోయ ప్రాజెక్ట్ | నర్మాదా నదిపై మొత్తం 30 పెద్ద, 135 మధ్యతరహా, 3000 పై చిలుకు చిన్న తరహా ప్రాజెక్ట్‌ల సమహారమే నర్మదలోయ ప్రాజెక్ట్. ఇందిరాసాగర్ (మధ్యప్రదేశ్), సర్దార్ సరోవర్ (గుజరాత్) ఈ రెండు ప్రధాన ప్రాజెక్ట్‌లు. |